


APTEL/25/A5250

మన రాజధాని

# రక్షణ

నిజం మా బలం

ఎడిటర్ : నరేంద్ర

గుంటూరు | సంపుటి : 1 | సంచిక : 63 | పేజీలు : 8 | సోమవారం 2 మార్చి 2026 | వెల : 4/-

## సీఎంను కలిసిన నూతన సీఎస్ సాయి ప్రసాద్

అమరావతి రక్షణ న్యూస్ :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జి. సాయి ప్రసాద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, సాయి ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అదేవిధం గా సీఎంకు ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన అంశాలపై సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు సమాచారం.

# ఇంటెలిజెన్స్ రాజకీయమైందా?

ప్రజాభిప్రాయాన్ని పక్కన పెట్టి నివేదికలే పాలనను నడిపిస్తున్నాయా?లిలి

ఇది విమర్శ కాదు... టిడిపి ప్రభుత్వానికి రాజకీయ హెచ్చరిక, వినతి

ఎడిటోరియల్ కాలం నరేంద్ర



ఎడిటర్ నరేంద్ర

రాజకీయాల్లో ఇంటెలిజెన్స్ నివేదికలు ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేస్తాయి. కానీ అదే నివేదికలు వాస్తవాలను కాకుండా, పాలకులకు అనుకూలంగా "అన్నీ సవ్యంగా ఉన్నాయి" అనే భావనను మాత్రమే చూపిస్తే---అది పరిపాలనకు మాత్రమే కాదు, అధికార పార్టీ భవిష్యత్తుకూ ప్రమాదంగా మారుతుంది. ఒకప్పుడు ఇలాంటి నివేదికలనే నమ్మి ప్రజాభిప్రాయాన్ని విస్మరించిన ప్రభుత్వం ప్రజల తీర్పుతో తీవ్రంగా దెబ్బతిన్నది. ఇప్పుడు అదే పరిస్థితి మళ్లీ పునరావృతమవుతోందా అన్న ప్రశ్న అధికార పార్టీలోనే వినిపిస్తోంది. ఇది ప్రతిపక్ష విమర్శ కాదు, ప్రభుత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతో టిడిపి శ్రేణుల నుంచి వస్తున్న ఆవేదన. ప్రజల స్పందన, కార్యకర్తల అనుభవాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు పక్కన పడిపోయి కేవలం ఇంటెలిజెన్స్ రిపోర్టులే పాలనను నడిపిస్తే, ఎన్. చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి రానున్న రోజులు రాజకీయంగా సవాలుగా మారే ప్రమాదం ఉందన్న హెచ్చరికే ఈ ఎడిటోరియల్ సారాంశం.




## న్యాయ పరిపాలనకు అమరావతి కేంద్రబిందు

తిరుమలలో శ్రీవారి దర్శనం నుంచి అమరావతి వరకు న్యాయమూర్తుల పర్యటన

కోర్టు సముదాయాలు, జ్యుడిషియల్ అకాడమీ, అతిథి గృహాలు, నివాసాల శంకుస్థాపనలు

మధ్యవర్తిత్వం--సత్వర న్యాయం లక్ష్యంగా రాష్ట్రస్థాయి సదస్సు

అమరావతిని దేశంలోనే ఉత్తమ జస్టిస్ సిటీగా తీర్చిదిద్దాలన్న విజన్



*ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ వ్యవస్థ మౌలిక సదుపాయాలకు కొత్త దిశను చూపిస్తూ గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పర్యటన చారిత్రాత్మకంగా నిలిచింది. తిరుమల శ్రీవారి దర్శనంతో ప్రారంభమైన ఈ పర్యటన, తిరుపతి జిల్లా కోర్టు సముదాయం, అమరావతిలో జ్యుడిషియల్ అకాడమీ, హైకోర్టు అతిథి గృహం, న్యాయమూర్తుల నివాసాల ప్రారంభోత్సవాలతో పాటు మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సుతో ముగిసింది. అమరావతిని దేశంలోనే ఉత్తమ జస్టిస్ సిటీగా తీర్చిదిద్దాలన్న దిశగా ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలిచింది.*



## డీప్‌ఫేక్ వీడియోల వివాదం: భూమన వర్సెస్ బీఆర్ నాయుడు

- టీటీడీ చైర్మన్ హాట్ టాపిక్
- డీప్‌ఫేక్ అంటూ సైబర్ క్రైంకు ఫిర్యాదు చేసిన టీటీడీ చైర్మన్
- రాజీనామా చేయాలంటూ మాజీ చైర్మన్ భూమన తీవ్ర వ్యాఖ్యలు
- రాజకీయ కుట్రా? లేక నైతిక వివాదమా? హిందూ భక్తుల్లో చర్చ

## వేట్లపాలెం పేలుడు విషాదం

- కాకినాడ జీజీహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి
- నిబంధనల ఉల్లంఘనలే ప్రమాదానికి కారణమని స్పష్టం
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు



## అంగన్వాడీ సంక్షేమానికి కూటమి కట్టుబాటు



- రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబుదే
- ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు -- జీతాల ఆలస్యానికి శాశ్వత చెక్
- గ్రాట్యుటీ సమస్యకు పరిష్కారం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి
- మినీ అంగన్వాడీల అప్‌గ్రేడ్, కొత్త నియామకాలతో బలోపేతం

అమరావతి, రక్షణ న్యూస్

అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల్లో అంగన్వాడీలకు - మిగతా2లో

## టీ20 ప్రపంచకప్ సెమీస్‌లో భారత్ ఘన విజయం

అమరావతి, రక్షణ న్యూస్



టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత జట్టు సత్తా చాటింది. వెస్టిండీస్‌లోని బార్బడోస్ వేదికగా జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థిపై పూర్తిగా ఆధిపత్యం ప్రదర్శించి 97 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మ్యాచ్ ఆరంభం నుంచే భారత బ్యాట్స్‌మెన్ దూకుడుగా ఆడారు. ముఖ్యంగా సంజూ శాంసన్ కీలక సమయంలో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో జట్టును భారీ స్కోర్ దిశగా నడిపించాడు. అతడికి మిగతా బ్యాట్స్‌మెన్ మంచి సహకారం అందించడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచింది. లక్ష్య చేధనలో ప్రత్యర్థి జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది. క్రమం తప్పకుండా వికెట్లు పడిపోవడంతో ప్రత్యర్థి ఇన్నింగ్స్ త్వరగానే కుప్పకూలింది. భారత బౌలర్లు కట్టుదిట్టమైన లైన్, లెంగ్త్‌తో - మిగతా2లో

## డీప్‌ఫేక్ వీడియోల వివాదం:
## భూమన వర్సెస్ బీఆర్ నాయుడు

**రక్షణ అమరావతి బ్యూరో**

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీ.ఆర్. నాయుడుపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఇవి నకిలీ డీప్‌ఫేక్ వీడియోలని నాయుడు స్పష్టం చేస్తుండగా, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాత్రం తీవ్ర ఆరోపణలతో ఎదురుదాడి చేశారు. ఇరు నేతల మధ్య మాటల యుద్ధం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడిపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీసింది. తనపై నకిలీ డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి దుష్ప్రచారం చేస్తున్నారని బీ.ఆర్. నాయుడు ఆరోపించారు. ఏఐ సాంకేతికతను ఉపయోగించి తన రూపాన్ని అనుకరించేలా వీడియోలు తయారు చేసి ప్రచారం చేస్తున్నారని, ఇది పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని, వైసీపీకి చెందిన కొందరు కావాలనే ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ టీటీడీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం జరుగుతోందని పేర్కొంటూ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బీ.ఆర్. నాయుడు వెల్లడించారు. దుష్ట శక్తులను వదిలిపెట్టబోనని, చట్ట ప్రకారం ముందుకెళ్తానని హెచ్చరించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వీడియోల్లో మార్ఫింగ్ స్పష్టంగా కనిపిస్తోందని, అది కూడా సరిగా చేయలేదని వ్యాఖ్యానించారు. వీడియోలో కనిపిస్తున్న మహిళ కుటుంబంతో తనకు ముప్పై ఏళ్ల పరిచయం ఉందని, ఒకరింటికి ఒకరు వెళ్లడం కొత్త విషయం కాదని తెలిపారు. ఆ వీడియోలో అభ్యంతరకరంగా ఏముందో చెప్పాలని జర్నలిస్టులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను ఉద్దేశించి హెచ్చరికలు చేశారు.

ఇదే సమయంలో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఎదురుదాడికి దిగారు. బీ.ఆర్. నాయుడిపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించాయి. "94 ఏళ్ల టీటీడీ పాలకమండళ్ల చరిత్రలో ఎన్నడూ లేనంతగా అనైతిక చర్యలకు పాల్పడ్డ వ్యక్తి బీ.ఆర్. నాయుడు" అంటూ ఆయన ఆరోపించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలను ఏఐ నిపుణులతో పరిశీలించించానని, అవి నిజమైనవేనని తనకు చెప్పారని భూమన పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తి టీటీడీ చైర్మన్‌గా కొనసాగడం హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని అన్నారు.

బీ.ఆర్. నాయుడు వెంటనే రాజీనామా చేయాలని భూమన డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి వివాదాల్లో రాజీనామాలు తీసుకున్న ఉదాహరణలను ప్రస్తావిస్తూ, ఇప్పుడూ అదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డీప్‌ఫేక్ అంటూ తప్పించుకునే ప్రయత్నం సాగదని, ఇంకా మరిన్ని వీడియోలు బయటకు వస్తాయని ఆయన హెచ్చరించారు. టీటీడీ లాంటి పవిత్ర సంస్థ ప్రతిష్టకు భంగం కలిగే అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వివాదం రాజకీయ ఆరోపణలు--ప్రత్యారోపణల మధ్య కొనసాగుతుండగా, ఒకవైపు డీప్‌ఫేక్ కుట్ర అంటూ టీటీడీ చైర్మన్ చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతుండటం, మరోవైపు మాజీ ఛైర్మన్ రాజీనామా డిమాండ్‌తో తీవ్ర విమర్శలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అంశంపై సైబర్ క్రైం దర్యాప్తు, తదుపరి రాజకీయ నిర్ణయాలే కీలకంగా మారనున్నాయి.

## ఇరాన్ ప్రతీకార దాడులతో
## భయం గుప్పిట్లో ఇజ్రాయెల్ పౌరులు!

ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరడంతో ఇజ్రాయెల్ వాణిజ్య రాజధాని టెల్ అవీవ్‌లో భయానక వాతావరణం నెలకొంది. ఇరు దేశాల మధ్య జరుగుతున్న దాడులు నివాస ప్రాంతాలను తాకడంతో సామాన్య పౌరులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. నిన్న రాత్రి అకస్మాత్తుగా మోగిన వైమానిక దాడుల సైరన్లు, పేలుళ్ల శబ్దాలతో జనం బెంబేలెత్తిపోయారు. ప్రాణభయంతో ఇళ్లలోని సేఫ్ రూమ్‌లు, అండర్ గ్రౌండ్ బంకర్ల వైపు పరుగులు తీశారు. ఆ భయానక రాత్రి గురించి ఓ స్థానికుడు వివరిస్తూ.. "సైరన్ల శబ్దాలు వినగానే వెంటనే బంకర్లలోకి వెళ్లేంత సమయం మాకు దొరికింది. భారీ శబ్దాలు, పేలుళ్లు వినిపించడంతో మేం షెల్టర్‌లోనే ఉండిపోయాం. పగలు, రాత్రి మొత్తం అక్కడే గడిపాం" అని తెలిపారు. మరోవైపు అపార్ట్‌మెంట్‌లోని సేఫ్ రూమ్‌లో తలదాచుకున్న మరో వ్యక్తి మాట్లాడుతూ.. "భారీ శబ్దాలు వినిపించాయి. ఇప్పుడు బయటకు వచ్చి చూస్తే అంతా ధ్వంసమై కనిపించింది. అద్దాలు పగిలిపోయి, శిథిలాలు రోడ్లపై పడ్డాయి. అయితే ముఖ్యమైన విషయం ఏంటంటే.. అందరూ క్షేమంగా ఉన్నారు" అని పేర్కొన్నారు. మరికొందరు త్రుటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. "నిన్న రాత్రి మేం ఇక్కడ లేము, వేరే చోట నిద్రపోయాం. ఉదయం వచ్చి చూసేసరికి మా ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది" అని ఓ బాధితుడు తన నివాసం శిథిలాల వద్ద నిలబడి ఆవేదన వ్యక్తం చేశారు. దాడుల కారణంగా నగరంలోని పలు భవనాలు దెబ్బతిన్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోగా, ఎమర్జెన్సీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం భారీగా జరిగినా, తమ ప్రాంతంలో ప్రాణనష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. భయం, ఆందోళన మధ్య బతుకుతున్న సామాన్యులు ఈ యుద్ధం త్వరగా ముగిసి శాంతి నెలకొనాలని కోరుకుంటున్నారు.

## లెబనాన్‌లోని భారతీయులకు అత్యవసర హెచ్చరిక

ఇరాన్ పై ఇజ్రాయెల్–అమెరికా దాడులతో మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో, లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులను అప్రమత్తం చేసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, భారతీయులు అనవసర ప్రయాణాలను మానుకోవాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ స్థానిక యంత్రాంగం జారీ చేసే భద్రతా సూచనలను కచ్చితంగా పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో సూచించింది. లెబనాన్‌లోని భారతీయులు ఎవరైనా అత్యవసర సహాయం కోసం ఎంబసీని సంప్రదించవచ్చని తెలిపింది. ఇందుకోసం 96176860128 మొబైల్ నంబర్ లేదా ఒశీఅం.ఎవఅతీబ్ఏఎమ్ఖ.స్త్రశీజ.ఱఅ మెయిల్ ఐడీని అందుబాటులో ఉంచింది. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఈ నంబర్లను సంప్రదించాలని కోరింది. మరోవైపు... ఇరాన్, గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచకుండా సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని భారత విదేశాంగ శాఖ కోరింది. పౌరుల భద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దేశాల సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కేవలం లెబనాన్ మాత్రమే కాకుండా.. ఇరాన్, ఖతార్, యూఏఈ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు కూడా అక్కడి భారతీయులకు హెచ్చరికలు జారీ చేశాయి. ఇరాన్‌లోని భారతీయులు సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని, అనవసరంగా బయట తిరగవద్దని టెహ్రాన్‌లోని ఎంబసీ సూచించింది. ఖతార్, యూఏఈలలో కూడా భారతీయులు స్థానిక అధికారుల హెచ్చరికలు గమనిస్తూ, సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని ఆయా ఎంబసీలు స్పష్టం చేశాయి. ఆయా ప్రాంతాల్లోని మిషన్లు భారతీయులతో నిరంతరం టచ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## పాక్ డ్రోన్ కలకలం.. భారత సైన్యం కాల్పులు

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంబడి పాకిస్తాన్ మరోమారు తన కవ్వింపు చర్యలను ప్రదర్శించింది. ఆదివారం పూంచ్ జిల్లాలోని దిగ్వార్ సెక్టార్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఒక అనుమానాస్పద డ్రోన్ భారత గగనతలంలోకి చొరబడటంతో అప్రమత్తమైన భారత భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయి. సరిహద్దుల్లోని ఫార్వర్డ్ పోస్ట్‌ల వద్ద పహారా కాస్తున్న సైనికులు ఆకాశంలో డ్రోన్ అసాధారణ కదలికలను గుర్తించారు. అది పాక్ భూభాగం నుంచి వస్తున్న డ్రోన్‌గా నిర్ధారించుకున్న వెంటనే సైన్యం దాన్ని కూల్చివేసేందుకు పన్నెండు రౌండ్లకు పైగా కాల్పులు జరిపింది. భారత బలగాల కాల్పుల ధాటికి తాళలేక ఆ డ్రోన్ వెంటనే

# డీఎంకే అధికార స్వప్నాలు పీడకలలుగా మారడం ఖాయం

తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. తిరిగి అధికారంలోకి వస్తామని చెబుతున్న డీఎంకేకు అది పీడకలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలక టర్నింగ్ పాయింట్?గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మదురైలో నిర్వహించిన ఎన్‌డీఏ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. "తమిళనాడులో తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. కానీ ఎన్?డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడుకు టర్నింగ్ పాయింట్. డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు. ఎన్?డీఏ ప్రభుత్వంతోనే మార్పు సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్?డీఏ ప్రభుత్వమే. 25ఏళ్ల తర్వాత 2021లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ వారు సరైన సుపరిపాలనను అందించలేదు. మొత్తం రాష్ట్రాన్ని లూటీ చేశారు. వారసత్వ రాజకీయాల గురించి ఆలోచిస్తూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. మదురైను ప్రేమించిన ఎంజీఆర్?తో ఇక్కడి ప్రజలు అండగా నిలిచారు. అందుకే డీఎంకేకు మదురై అంటే ఇష్టం లేదు. ఇంకా మదురైకు మాఫియా తరహా రాజకీయాలను తీసుకువచ్చారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ సరిగ్గా లేదు. జాతీయ శుభ్రత ర్యాకింగ్స్?లో అట్టడుగు స్థానానికి తీసుకెళ్లింది. అవినీతి వల్ల మేయర్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. డీఎంకే పేదల కోసం పనిచేయదు ఇతరులను కూడా చేయనియ్యదు. తమిళనాడులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దాదాపు ఆరు లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. ఆ కుటుంబాలకు సొంత ఇల్లు వచ్చి గౌరవంతో ఉంటున్నారు. ఇదే సమయంలో మరో మూడు లక్షల ఇళ్లు ఇప్పటికీ పెండింగ్?లోనే ఉన్నాయి. డీఎంకే ప్రభుత్వం సర్వేలు చేయకుండా కాలయాపన చేయడమే కారణం. డీఎంకే చిల్లర రాజకీయాల వల్ల పేద



కుటుంబాలు ఎందుకు ఇబ్బందులు పడాలి."

"తమిళనాడులోని మహిళలు కష్టాల్లో చిక్కుకుపోయారు. రాష్ట్రంలో రోజురోజుకూ క్రైమ్? పెరిగిపోతుంది. ఆల్కహాల్, డ్రగ్? మాఫియాతో తమ కుటుంబాలు నాశనం అవ్వడాన్ని వారుక ల్లారా చూస్తున్నారు. అమ్మ జయలలిత పాలనలో ఎంత మెరుగ్గా జీవించామో అని వారు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. అయితే, ప్రతీ ఒక్క తమిళ తల్లి, సోదరి, కూతురుకి ఒక మాట ఇస్తున్నాను. ఎన్?డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్?పై దృష్టి పెడతాం. డ్రగ్? మాఫియా, క్రిమినల్స్?ను జైలులో వేస్తాం. మహిళల అభివృద్ధికి, సాధికారతకు ఎన్?డీఏ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది." అని మోదీ అన్నారు.

"రామేశ్వరానికి ఉన్న పాత పంబాన్? బ్రిడ్జ్?కు దాదాపు వందేళ్లు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత దానిని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ డీఎంకే, కాంగ్రెస్? కూటమి 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసింది? రైళ్లు చాలా నిధానంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంకా ప్రభుత్వ ఫైళ్లు కూడా దానికంటే మెల్లగా కదిలేవి. కానీ మా ప్రభుత్వం ఆధునిక పాంబన్? బ్రిడ్జ్?కు అనుమతులు ఇచ్చాం. గతేడాది దానిని ప్రారంభించే అదృష్టం నాకు దక్కింది. మా పనితీరులో వేగాన్ని ప్రదర్శించాం. అందుకే ఇప్పుడు రైళ్లు కూడా వేగంగా పరిగెడుతున్నాయి. 2009 నుంచి 2014 మధ్య డీఎంకే, కాంగ్రెస్? పాలనలో తమిళనాడుకు రూ. 880 కోట్లు కేటాయించారు. ఒక్క 2026–27 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 7,600 కోట్లు కేటాయించాం. ఇది దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ." అని ప్రధాని మోదీ అన్నారు.

# మమతా బెనర్జీ నుంచి బంగాల్‌ను విముక్తి చేయడమే మా లక్ష్యం

అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్?ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్‌లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు.



**దేశ భద్రతకు ముప్పు!**

ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబిలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్?ఐఆర్? పూర్తి చేసిన తర్వాత బంగాల్ ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

"వాస్తవానికి ఓటర్ జాబితా నుంచి తొలగించబడిన వారంతా చొరబాటుదారులే. వారు అసలైన పౌరులకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలను, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా అనుభవిస్తున్నారు. పైగా వాళ్లు దేశభద్రతకు ముప్పుగా పరిణమించారు. మమతా బెనర్జీ అక్రమ చొరబాటుదారుల కోసం నకిలీ పత్రాలు సృష్టించి రక్షణ కల్పించారు. కానీ ఇప్పుడు మనం (బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి) కేవలం చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమి వేయడమే కాకుండా, బంగాల్?లోని అభివృద్ధిని పరుగులు పెట్టించే ఒక నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని స్థాపించాల్సిన అవసరం ఉంది."

**మమతా ఓటు బ్యాంక్ రాజకీయం**

'మమతా బెనర్జీ ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులను కాపాడుకోవడం కోసం కోర్టులకు పరుగులు తీశారు. ఎందుకంటే వారే ఆమె పార్టీకి ఓటు బ్యాంక్?. కానీ రాష్ట్రంలో మహిళలు అవమానాలకు గురవుతుంటే మాత్రం, ఆమె కళ్లు మూసుకున్నారు' అని నితిన్ ఆరోపించారు. చొరబాటుదారు లను ఉద్దేశించి మాట్లాడుతూ, 'బంగాల్? నుంచి మిమ్మల్ని తరిమేసే సమయం ఆసన్నమైంది' అని అన్నారు.

**ఏకంగా 63.66 లక్షల ఓటర్ల తొలగింపు**

బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈసీ శనివారం అధికారిక గణాంకాలు విడుదల చేసింది. గతేడాది నవంబర్?లో ప్రారంభించిన ఎస్ఐఆర్ ద్వారా 63.66 లక్షల ఓటర్ల పేర్లను (మొత్తం ఓటర్లలో 8.3 శాతం) తొలగించామని స్పష్టం చేసింది. దీనితో రాష్ట్ర ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు చేరింది. 2002 తరువాత జరిగి ఈ భారీ ప్రక్షాళనలో మరో 60.06 లక్షల మంది ఓటర్లను అండర్ అడ్జ్యుడికేషన్ విభాగంలో ఉంచారు. వీరి అర్హతపై మరికొన్ని వారాల్లో న్యాయ విచారణ జరగనుంది. ఇది నియోజకవర్గాల స్థాయి సమీకరణాలను మరింత మార్చే అవకాశం ఉంది. 2025 డిసెంబర్? 16న ప్రచురించిన ముసాయిదా జాబితాలో మరణం, వలసలు, నకిలీ నమోదులు, ఆచూకీ లేని కారణాలతో 58 లక్షల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారు. కాగా తాజా విచారణ, అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫారమ్–7 ద్వారా మరో 5.46 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేశారు. అంటే మొత్తంగా 63.66 లక్షల పేర్లను అధికారికంగా తొలగించారు.

# ఖమేనీ మృతితో జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్తత

శ్రీనగర్: ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మృతితో జమ్ముకశ్మీర్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఖమేనీ ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వెలువడటంతో ఆదివారం కశ్మీర్ లోయతో పాటు జమ్మూలోని పలు ప్రాంతాల్లో నిరసనలు మిన్నంటాయి. షియా సామాజిక వర్గం అధికంగా ఉన్న ప్రాంతాల్లో వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి, తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ, ప్రజలందరూ సంయమనం పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అయతొల్లా అలీ ఖమేనీ మృతి దరిమిలా శ్రీనగర్ సహా కశ్మీర్‌లోని మెజారిటీ ప్రాంతాలు, జమ్ము శివారులోని భటిండి, రాంబన్ జిల్లాలోని చందర్‌కోట్ తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా నిరసన ప్రదర్శనలు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో శాంతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ముఖ్యమంత్రి.. ఇరాన్‌లో ఉన్న జమ్ముకశ్మీర్ విద్యార్థులు, ఇతరుల భద్రత



విషయంలో తమ ప్రభుత్వం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతోందని భరోసా అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై బలప్రయోగం చేయవద్దని, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం నిగ్రహంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా 'ఎక్స్' వేదికగా కోరారు. మరోవైపు ఈ ఆకస్మిక నిరసనల నేపథ్యంలో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని నిశితంగా గమనించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఇంటెలిజెన్స్ రాజకీయమైందా?

ప్రభుత్వాలు ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం సహజం. కానీ అదే ఇంటెలిజెన్స్ నివేదికలు వాస్తవాలను కాకుండా, రాజకీయ సంతృప్తి కోసం "అన్నీ బాగున్నాయి" అనే చిత్రాన్ని చూపిస్తే---అది పాలనకు ప్రమాదంగా మారుతుంది. ఒకప్పుడు ఇలాంటి నివేదికలనే నమ్మి ప్రజల గొంతును పట్టించుకోని ప్రభుత్వం ఘోరంగా దెబ్బతిన్నది. ఇప్పుడు అదే పరిస్థితి మళ్లీ మొదలవుతోందా అన్న అనుమానం అధికార పార్టీలోనే వినిపిస్తోంది. ఇది ప్రతిపక్ష విమర్శ కాదు. టిడిపిలోని కార్యకర్తలు, నేతలు వ్యక్తం చేస్తున్న రాజకీయ ఆవేదన. ప్రజాస్పందననే నిజమైన ఇంటెలిజెన్స్‌గా తీసుకోకపోతే, పాలన బలహీనమవుతుంది---పార్టీ రాజకీయ డైలామాలో పడుతుంది.

ఇంటెలిజెన్స్ అనేది ప్రభుత్వానికి కళ్లూ చెవులూ లాంటిది. అది నిజాలను స్పష్టంగా చూపించాలి. కానీ ఆ నిజాలు ఫిల్టర్ అయి, పైకి చేరేసరికి రాజకీయంగా "సేఫ్"గా మారితే---నాయకత్వానికి తప్పుదారి చూపుతుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జరుగుతున్న చర్చ ఇదే. ఇంటెలిజెన్స్ నివేదికలు, గ్రౌండ్ రియాలిటీ మధ్య విపరీతమైన తేడా ఉందన్న భావన టిడిపిలో బలపడుతోంది.

ఎన్. చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడు. వ్యవస్థలను చదవగలిగే సామర్థ్యం ఉన్న సీఎం. కానీ అదే వ్యవస్థల నుంచి వచ్చే సమాచారం నిజాన్ని పూర్తిగా ప్రతిబింబించకపోతే---ఆ అనుభవం కూడా తప్పుదోవ పట్టే అవకాశం ఉంటుంది. ఈ రోజు టిడిపి నేతలు లోపల మాట్లాడుకుంటున్న మాట ఒకటే---"పేపర్ మీద ప్రభుత్వం బలంగా ఉంది, కానీ ప్రజల్లో ఆ బలం కనిపించడం లేదు."

ఇంటెలిజెన్స్ రిపోర్టుల్లో కార్యకర్తల సాటిస్ఫాక్షన్ బాగానే ఉందని చూపిస్తున్నారన్న వాదన ఉంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం భిన్న దృశ్యం కనిపిస్తోంది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కార్యకర్తలు నిరాశలో ఉన్నారన్న మాట బహిరంగంగానే వినిపిస్తోంది. ప్రభుత్వం గురించి ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నామన్న బాధ వారిలో ఉంది. ఇది రాజకీయంగా అత్యంత ప్రమాదకర సంకేతం.

ఎమ్మెల్యేలు కూడా ఇలాంటి ఒత్తిడిలోనే ఉన్నారన్న చర్చ ఉంది. ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే అధికార వ్యవస్థలు స్పందించడం లేదన్న ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఎమ్మెల్యేలు చెప్పినా పనులు జరగకపోతే, ప్రజల దృష్టిలో రాజకీయ ప్రతినిధుల విశ్వసనీయత తగ్గిపోతుంది. ఈ గ్యాప్‌నే ఇంటెలిజెన్స్ ఎందుకు స్పష్టంగా నివేదించడం లేదన్న ప్రశ్న పార్టీ నేతల్లో ఉంది.

ఇక్కడ ఒక ఉదాహరణ ఇప్పుడు టిడిపిలో రాజకీయంగా బాగా చర్చకు వస్తోంది. టిడిపిలో నాలుగు దశాబ్దాలకు పైగా పనిచేసిన ఒక కీలక నేతకు సంబంధించిన సంఘటన ఇది. ఆ నేతకు రెవెన్యూ శాఖకు సంబంధించి తన స్వంత పొలానికి సంబంధించిన ఒక చిన్న సమస్య ఎదురైంది. సాధారణ రైతుకు ఎదురయ్యే సమస్యలాగే---భూ రికార్డుల సవరణకు సంబంధించింది. పార్టీకి ఇంతకాలం సేవ చేసిన నాయకుడు కావడంతో, మంత్రి స్థాయి వ్యక్తుల ద్వారా అధికారులకు విషయం చెప్పించారు. కానీ నెలలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదు. ఆ నేత స్వయంగా ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చింది. చెప్పులు అరిగిపోయాయి తప్ప, ఫైలు ముందుకు కదలలేదు. చివరికి ఆ నేత ఆవేదనతో అన్న మాట ఇప్పుడు టిడిపిలో వైరల్ అవుతోంది---"నాకు ఈ పరిస్థితి అయితే, సాధారణ రైతు పరిస్థితి ఏంటి?" అని. ఈ సంఘటన ఇంటెలిజెన్స్ రిపోర్టుల్లో ఎక్కడా ప్రతిబింబించలేదన్నదే అసలు ప్రశ్న.

ఇలాంటి ఘటనలే పార్టీకి నష్టం చేస్తాయి. ఎందుకంటే ఇవి ప్రత్యక్ష అనుభవాలు. ఇవి ప్రజల మధ్య కథలుగా మారతాయి. ఇంటెలిజెన్స్ నివేదికలు ఇవి పట్టించుకోకపోతే---పార్టీ రాజకీయంగా అంధంగా మారుతుంది.

ఇక పోలీస్ వ్యవస్థపై ఆరోపణలు కూడా రాజకీయంగా తీవ్ర ప్రభావం చూపేవే. అధికార మార్పు జరిగినా, పోలీస్ శాఖలో భయం ఇంకా కొనసాగుతోందన్న చర్చలు ఉన్నాయి. ఎవరి మాట వినాలన్న అయోమయం, పోస్టింగ్స్ భద్రత లేదన్న భావన---ఇవి అధికారులను నిర్ణయాలు తీసుకోకుండా చేస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి రక్షణగా ఉండాల్సిన వ్యవస్థే భయపడితే, పాలన ఎలా ముందుకు సాగుతుందన్న ప్రశ్న తలెత్తుతోంది.

రెవెన్యూ శాఖ విషయానికి వస్తే, ప్రజల్లో అసంతృప్తి మరింత ఎక్కువగా ఉందన్న వాదన ఉంది. "కాసులు పడితేనే పని" అన్న భావన మళ్లీ బలపడుతోందని కార్యకర్తలే చెబుతున్నారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో పనులు జరగకపోవడం, ఆలస్యం, అదనపు ఖర్చులు---ఇవి టిడిపి ప్రభుత్వానికి రాజకీయంగా పెద్ద మైనస్‌గా మారుతున్నాయన్న ఆందోళన ఉంది.

ఈ పరిస్థితి గతాన్ని గుర్తుకు తెస్తోంది. ఒకప్పుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కూడా ఇంటెలిజెన్స్ నివేదికలనే నమ్మారు. గ్రౌండ్ రియాలిటీని పక్కన పెట్టారు. ప్రజల అసంతృప్తి తీవ్రతను అంచనా వేయలేకపోయారు. ఫలితం ఏమైంది అన్నది చరిత్ర. అదే చరిత్ర మళ్లీ తిరగకూడదన్నదే టిడిపిలోని సీనియర్ నేతల హెచ్చరిక.

ఇంకో ముఖ్యమైన రాజకీయ అంశం---బీసీల స్థితి. టిడిపి బీసీల పార్టీగా తనను తాను చెప్పుకుంటుంది. కానీ రాజకీయ నిర్ణయాల్లో, అధికార వ్యవస్థల్లో బీసీల భాగస్వామ్యం తగ్గుతోందన్న భావన పెరిగితే---అది పార్టీకి దీర్ఘకాలికంగా నష్టం. ఈ అసంతృప్తి ఇంటెలిజెన్స్ రిపోర్టుల్లో ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది.

ఇంటెలిజెన్స్ ఎవరికోసం పనిచేయాలి అన్నదే ఇప్పుడు ప్రధాన రాజకీయ చర్చ. ప్రభుత్వానికి నిజాలను చెప్పడం కోసమా? లేక కొంతమంది అధికారులను సేఫ్‌గా ఉంచే నివేదికల కోసమా? నిజాలను దాచే ఇంటెలిజెన్స్ ప్రభుత్వానికి మిత్రం కాదు---శత్రువు.

ఇది ప్రభుత్వంపై దాడి కాదు. ఇది ప్రభుత్వాన్ని నిలబెట్టే రాజకీయ వినతి. ప్రజల గొంతు వినిపించకముందే నాయకత్వం వినాలి. ఇంటెలిజెన్స్ నివేదికలను మాత్రమే కాదు---ప్రజల మాటలను, కార్యకర్తల అనుభవాలను కూడా సీఎంకు నేరుగా చేరేలా చేయాలి. లేదంటే కాగితాల మీద బలంగా కనిపించే ప్రభుత్వం, రాజకీయంగా బలహీనంగా మారే ప్రమాదం ఉంది.

**రక్షణ న్యూస్ ఎడిటోరియల్ స్పష్టంగా చెప్పేది ఇదే:**

ప్రజాభిప్రాయమే అసలైన ఇంటెలిజెన్స్.

నిజాలను దాచే నివేదికలు కాదు---నిజాలను చెప్పే వ్యవస్థలే ప్రభుత్వాన్ని కాపాడతాయి.

ఇప్పుడే సరిదిద్దుకుంటే టిడిపి బలపడుతుంది. ఆలస్యం చేస్తే---రేపటి రాజకీయ నష్టం తప్పదు.

# వేట్లపాలెం పేలుడు విషాదం

**వార్త (పత్రికా శైలి -- సమగ్ర కథనం):**

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణాసంచా తయారీ యూనిట్‌లో జరిగిన పేలుడు రాష్ట్రాన్ని విషాదంలో ముంచింది. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. భద్రతా నిబంధనల ఉల్లంఘనలే ఈ ప్రమాదానికి కారణమని పేర్కొంటూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సామర్లకోట మండలం వేట్లపాలెం వద్ద బాణసంచా తయారీ యూనిట్‌లో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో 20 మంది మృతి చెందగా, 9 మంది తీవ్రంగా గాయపడటం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చేరుకుని కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితుల పరిస్థితిని ప్రత్యక్షంగా చూసి ఆయన చలించిపోయారు. గాయపడిన వారితో, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

ఆసుపత్రిలో క్షతగాత్రులకు అందుతున్న వైద్య సదుపాయాలపై వైద్యులు, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం, వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఈ ప్రమాదానికి యాజమాన్యాల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. ఎనిమిది మంది పని చేయాల్సిన ప్రదేశంలో నిబంధనలకు విరుద్ధంగా 31 మందితో పనులు చేయించారని తెలిపారు. జాతరలు, పండుగల కారణంగా పరిమితికి మించి కార్మికులను పనిచేయించడం దారుణమని వ్యాఖ్యానించారు. భద్రతా నిబంధనలు పాటించకపోతే ఇలాంటి విషాదాలు తప్పవని అన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఇప్పటికే చర్చించామని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నిబంధనలను మరింత కఠినతరం చేస్తామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ పేలుడు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు. అలాగే క్షతగాత్రుల చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్ తదితరులు పాల్గొన్నారు. వేట్లపాలెం పేలుడు ఘటన భద్రతా నిబంధనల అమలులో తీవ్ర లోపాలను బయటపెట్టిందని, ఇకపై ఇలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఏపీ ప్రజలకు ఆందోళన అవసరం లేదు

**ఇరాన్--ఇజ్రాయెల్ పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం**
**కేంద్ర విదేశాంగ శాఖతో నిరంతర సంప్రదింపులు**
**ఇండియన్ ఎంబసీలతో అనుసంధానంగా ఉండాలని సూచన**
**ఏపీ ఎన్ఆర్‌టీఏ హెల్ప్‌లైన్‌లకు సంప్రదించాలన్న మంత్రి**
**సూపర్ శ్రీవవ**



ఇరాన్--ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోందని తెలిపారు. అధికారిక సమాచారాన్నే నమ్మాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఇరాన్ -- ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఆయా దేశాల్లో నివసిస్తున్న విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులు సహా ఇతర రాష్ట్ర పౌరులందరూ సంయమనం పాటించాలని మంత్రి సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వం మరియు భారత విదేశాంగ శాఖ ఇరాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉన్న భారతీయుల భద్రతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని తెలిపారు.

గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరూ ఆయా దేశాల్లోని ఇండియన్ ఎంబసీలలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మంత్రి కోరారు. సరైన సమాచారం తెలుసుకుంటూ, ఎప్పటికప్పుడు ఎంబసీలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గగనతలంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల కారణంగా విమానాల రాకపోకల్లో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ, త్వరలోనే విమానయాన సేవలు పునరుద్ధరించబడతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఉద్రిక్తత ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర పౌరులను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఇస్తున్న ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని మంత్రి తెలిపారు.

ప్రభావిత దేశాల్లో ఉన్న ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరుడి భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్న మంత్రి, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఏపీ ఎన్ఆర్‌టీఏ హెల్ప్‌లైన్ నెంబర్లు 091 85000 27678, 091 0863 2340678లను సంప్రదించాలని, మరింత సమాచారం కోసం https://apnrts.ap.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఎలాంటి తప్పుడు వార్తలు, అపోహలను నమ్మవద్దని, స్థానిక అధికారులు మరియు అధికారిక మీడియా ప్రకటనల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టంగా కోరారు.

## టీ20 ప్రపంచకప్ సెమీస్‌లో భారత్ ఘన విజయం

-మొదటిపేజీ తరువాయి

బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థిని పూర్తిగా నియంత్రించారు. చివరకు 97 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో జట్టు మొత్తం సమష్టి ప్రదర్శన ఆకట్టుకుంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ భారత్ ఆధిపత్యం చూపించింది. ఈ గెలుపుతో భారత్ టీ20 ప్రపంచకప్ ఫైనల్‌కు అర్హత సాధించగా, దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఫైనల్‌లో కూడా ఇదే జోరు కొనసాగించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## న్యాయ పరిపాలనకు అమరావతి కేంద్రబిందు

**అమరావతి రక్షణ బ్యూరో**



తిరుమల, తిరుపతి, అమరావతి కేంద్రంగా సాగిన గౌరవ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆంధ్రప్రదేశ్ పర్యటన రాష్ట్ర న్యాయ చరిత్రలో ఒక విశేష ఘట్టంగా నిలిచింది. ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న జస్టిస్ సూర్యకాంత్‌కు ఆలయ మహాద్వారం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్, ఈవో, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం అందించారు. అనంతరం వరహస్వామివారిని దర్శించుకున్నారు. తిరుపతి జిల్లా రూరల్ మండలం దామినేడు వద్ద నూతనంగా నిర్మించనున్న 16 కోర్టు భవనాల సముదాయానికి భూమి పూజ, శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమాల్లో జస్టిస్ సూర్యకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టు తలుపులు తట్టే ప్రతి వ్యక్తికి న్యాయం లభిస్తుందన్న విశ్వాసం కల్పించడం న్యాయమూర్తుల బాధ్యత అని పేర్కొన్నారు. కోర్టులు "న్యాయ దేవాలయాల్లా" పనిచేయాలన్నారు. బెంచ్, బార్ రెండూ ఒకే సంస్థకు చెందిన రెండు చేతుల్లాంటివని స్పష్టం చేశారు. అమరావతి సమీపంలోని పిచ్చుకలపాలెం వద్ద రూ.165 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ అకాడమీకి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. అకాడమిక్ బ్లాక్, హాస్టల్ బ్లాక్, ఇండోర్ స్పోర్ట్స్, గెస్ట్ ఫెసిలిటీస్‌తో పాటు ఆధునిక తరగతి గదులు, మూట్ కోర్ట్, ఫోరెన్సిక్, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ వంటి సౌకర్యాలతో ఈ అకాడమీ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. అదేవిధంగా అమరావతిలో హైకోర్టు న్యాయమూర్తుల అతిథి గృహ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు, రూ.210 కోట్ల వ్యయంతో నిర్మించిన 36 మంది హైకోర్టు న్యాయమూర్తుల నివాస గృహ సముదాయాన్ని జస్టిస్ సూర్యకాంత్ ప్రారంభించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని నివాసాల కోసం స్థలాన్ని కూడా కేటాయించినట్లు వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అమరావతిలో జస్టిస్ సిటీని దేశంలోనే ఉత్తమ మోడల్‌గా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. జ్యుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్సిటీ వంటి సంస్థలను సమగ్రంగా ఏర్పాటు చేయాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారమైతే సత్వర న్యాయం సాధ్యమవుతుందని, దీనికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. పర్యటనలో భాగంగా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న జస్టిస్ సూర్యకాంత్‌కు రాష్ట్ర డీజీపీ, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పర్యటన ముగించుకుని ఢిల్లీకి బయలుదేరే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనకు మర్యాదపూర్వక తేనీటి విందు ఇచ్చారు. మొత్తంగా తిరుమల శ్రీవారి దర్శనం నుంచి అమరావతిలో న్యాయ మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవాల వరకు సాగిన ఈ పర్యటన, ఆంధ్రప్రదేశ్‌ను న్యాయ పరిపాలనలో ముందంజలో నిలిపే దిశగా కీలక అడుగుగా రాజకీయ, న్యాయ వర్గాలు అభివర్ణిస్తున్నాయి.

## అంగన్వాడీ సంక్షేమానికి కూటమి కట్టుబాటు

-మొదటిపేజీ తరువాయి



ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని హోంమంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జీ స్మార్ట్‌ఫోన్లు అందజేశామని చెప్పారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని వివరించారు. కూటమి పాలనలో అంగన్వాడీ కేంద్రాల హాజరు శాతం 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం ప్రభుత్వ పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ సమస్యను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని, 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే గ్రాట్యుటీ చెల్లింపులకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు, ఆర్‌వో యంత్రాలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలతో పాటు, టీచర్లు మరియు ఆయాలకు వేసవిలో 15 రోజుల సెలవులు మంజూరు చేసినట్లు తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం ఆటవస్తువులు, పాఠ్య చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు అందజేశామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్‌గా పదోన్నతి కల్పించి పూర్తి స్థాయి వేతనాలు అందించనున్నట్లు హోంమంత్రి తెలిపారు. అదనంగా మరో 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనున్నట్లు వెల్లడించారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో ఇప్పటికే 9 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించిందని, వేతనాల పెంపు అంశాన్ని కూడా సాధ్యమైనంత వరకు అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి వెళ్లిందని విమర్శించిన హోంమంత్రి, వారు చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయంతో పాటు మరిన్ని అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఉందన్నారు. అయినప్పటికీ ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు చెల్లిస్తూ ఉద్యోగులకు భరోసాగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని వంగలపూడి అనిత తెలిపారు.

రక్షణ

సోమవారం 2 మార్చి 2026



## బుచ్చిబాబుని రామ్ చరణ్ అస్సలు వదలట్లేదు

మెగాహీరో రామ్ చరణ్ లేటెస్ట్ సినిమా 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకుడు. లెక్క ప్రకారం మార్చి 27న పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అని ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండేసరికి వాయిదా వేశారు. ఏప్రిల్ 30న థియేటర్లలో తమ మూవీ విడుదల కానుందని కొన్నిరోజుల క్రితం పోస్టర్ వదిలారు. తాజాగా ఓ వైపు చివరి దశ చిత్రీకరణ జరుగుతోంది. మరోవైపు డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు. తాజాగా ఆ వీడియోని చరణ్.. తన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

'ఏమది' అనే డైలాగ్ చెబుతున్న వీడియోని పోస్ చేసిన చరణ్.. ఇందులో దర్శకుడు బుచ్చిబాబుని కూడా ఓ రేంజులో ఆటాడుకున్నట్లు కనిపించాడు. 'చికిరి చికిరి పాటలో మోహిత్ చౌహన్ వాయిస్‌కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే ఆయనే పాడాడా అని డౌట్ వచ్చిందయ్యా. నా డబ్బింగ్‌లో అలా యాక్ట్ చేయకు' అని చరణ్ తెగ ఏడిపించేశాడు. ఈ వీడియో ఫన్నీగా అనిపిస్తూ అభిమానుల్ని ఎంటర్‌టైన్ చేస్తోంది. 'పెద్ది' నుంచి వచ్చిన తొలి పాట 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. సోమవారం(మార్చి 02) ఈ మూవీ నుంచి రెండో సాంగ్ రిలీజ్ కానుంది. ఇకపోతే స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో తీసిన ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్ర చేశారు. జగపతిబాబు, దివ్యేందు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.

## పెళ్లిపై స్పందించిన త్రిష.. నచ్చిన వ్యక్తి దొరికినప్పుడేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు.ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఆమె అభిప్రాయాలకు కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు వివిధ కోణాల్లో స్పందిస్తున్నారు. అయితే పెళ్లి విషయంలో సమాజపు ఒత్తిడికి లోనుకాకుండా, తన నిర్ణయాన్ని తాను తీసుకోవాలనే సందేశాన్ని త్రిష స్పష్టంగా ఇచ్చారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే, త్రిష ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకుపోతూనే, వ్యక్తిగత జీవితం విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారని చెప్పాలి. కాగా, ఈ మధ్య విజయ్ డైవర్స్ ఇష్యూలో త్రిష పేరు బయటకు రావడం హాట్ టాపిక్ అయిన విషయం విదితమే.





## అల్లు అర్జున్ అలా చెప్పేసరికి ఎగిరి గంతేశాను

సాధారణంగా యాంకర్స్, సీరియల్ నటులు.. సినిమాల్లో ఛాన్సులు దక్కించుకునేందుకు చాలానే కష్టపడుతుంటారు. వీళ్లలో కొందరికి అప్పుడప్పుడు ఊహించని అవకాశాలు దక్కుతూ ఉంటాయి. అలాంటి వాళ్లలో హరితేజ ఒకరు. 20కి పైగా సీరియల్స్‌లో నటించిన యాంకర్‌గానూ పలు ఈవెంట్స్ హోస్టింగ్ చేసింది. బిగ్‌బాస్ తొలి సీజన్‌లో పాల్గొని ఫినాలే వరకు వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత వరసగా పలు తెలుగు సినిమాల్లో సహాయ పాత్రల్లో కనిపించింది. కొన్నిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈమె.. అల్లు అర్జున్ మూవీలో ఛాన్స్ రావడంతో తను ఎలాంటి సాహసం చేశానో బయటపెట్టింది. 'అల్లు అర్జున్ పక్కన స్లిమ్, ఫెర్ఫెక్ట్‌గా కనిపించాలని పెద్ద నిర్ణయం తీసుకున్నాను. 'డీజే'(దువ్వాడ జగన్నాథం)లో అవకాశం వచ్చిన తర్వాత స్లిమ్‌గా కనిపించాలని వరసగా 15 రోజులు ఆహారం తినడం మానేశాను. కేవలం లిక్విడ్ డైటే తీసుకున్నాను. దాంతో కొంత సన్నబడి సినిమాలో బాగానే కనిపించాను. షూటింగ్ రేపు ఉందనగా ముందురోజు ఉత్సాహంతో నిద్ర కూడా పట్టలేదు. ఇక సెట్‌లో జరిగిన సంఘటన అయితే జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం. సెట్‌కి వెళ్లగానే అల్లు అర్జున్,నా దగ్గరకు వచ్చి 'బిగ్‌బాస్'లో నీ ఫెర్ఫార్మెన్స్ చూశాను. నీ వర్క్ చాలా నచ్చింది' అని అన్నారు. ఆ మాట వినగానే ఎగిరి గంతేశాను' అని హరితేజ.. బన్నీతో పనిచేసిన అనుభవం గురించి చెప్పుకొచ్చింది. బిగ్‌బాస్ షో నుంచి బయటకొచ్చిన తర్వాత అఆ, రాజా ది గ్రేట్ తదితర సినిమాల్లో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు హరితేజ చేసింది. తర్వాత పెళ్లి చేసుకుంది. కొన్నాళ్ల క్రితమే కూతురు పుట్టడంతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. బిగ్‌బాస్ 8వ సీజన్?లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా మళ్లీ వచ్చింది గానీ పెద్దగా మెప్పించకలేకపోయింది. ఏదేమైనా బన్నీ గురించి చెప్పి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఒక్కటి తప్పితే మిగతా వాటి పరిస్థితి సేమ్

సాధారణంగా ఫిబ్రవరి నెలలో టాలీవుడ్ పెద్ద సినిమాలేం రిలీజ్ పెట్టుకోవు. ఎందుకంటే అంతకు కొన్నిరోజుల ముందే సంక్రాంతి ఉంటుంది. ఆ టైంలో స్టార్ హీరో తమ మూవీస్ విడుదల చేసి ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంటారు. దీంతో ఫిబ్రవరిలో దాదాపుగా మిడ్ రేంజ్ లేదా చిన్న చిత్రాలే విడుదల అవుతుంటాయి. ఈసారి కూడా అలానే వచ్చాయి కానీ ఓ సెంటిమెంట్ బ్రేక్ అయింది. ఇంతకీ ఏంటి విషయం? ఫిబ్రవరి తొలివారంలో చిన్న సినిమాలు చాలానే వచ్చాయి. వాటిలో కాస్తోకూస్తో చెప్పుకదగ్గది అంటే గుణశేఖర్ తీసిన 'యుఫోరియా'నే. చాన్నాళ్ల తర్వాత తన స్టైల్ మార్చి, ట్రెండీ యూత్ సబ్జెక్ట్‌తో మూవీ తీసినప్పటికీ ఫ్లాప్ అయింది. కమ్ బ్యాక్ ఇద్దామనుకున్నా సీనియర్ దర్శకుడికి నిరాశే ఎదురైంది. ఇవి కాకుండా విత్ లవ్, బరాబర్ ప్రేమిస్తా, ఆపరేషన్ పద్మ, బ్లడ్ రోజెస్, లగ్గం టైమ్, ఎర్రచీర తదితర మూవీస్ రిలీజయ్యాయి కానీ ఇవన్నీ కూడా డిజాస్టర్స్ అయ్యాయి. రెండోవారం విశ్వక్ సేన్-అనుదీప్ కాంబోలో 'ఫంకీ', సంతోష్ శోభన్ 'కపుల్ ఫ్రెండ్లీ' రిలీజ్ కాగా.. వీటిలో హిట్ అవుతుందనుకున్న ఫంకీ ఘోరమైన డిజాస్టర్ అయింది. ఏ మాత్రం అంచనాల్లేని 'కపుల్ ఫ్రెండ్లీ' సక్సెస్ అందుకుంది. హిట్ అనిపించుకుని ఊహించిన దానికంటే కాస్త ఎక్కువగాగనే కలెక్షన్స్ సొంతం చేసుకుంది. సీనియర్ నటుడు అర్జున్ దర్శకుడిగా మారి, కూతురినే హీరోయిన్‌గా పెట్టి తీసిన 'సీతా పయనం' కూడా ఫ్లాప్ అయింది. వీటితో పాటు అమరావతికి ఆహ్వానం, స్కై, నిలవే కూడా ఏ మాత్రం నిలబడలేకపోయాయి. మూడోవారంలో సుహాస్ 'హే బలవంత్', నవాబ్ కేఫ్ మూవీస్ వచ్చాయి. వీటిలో సుహాస్ సినిమా బాగుందని అన్నారు గానీ జనాలు ఎందుకో దీన్ని లైట్ తీసుకున్నారు. ఇక నవాబ్ కేఫ్ అయితే తొలిరోజుకే ఫ్లాప్ టాక్ ముద్ర వేయించుకుంది. చివరి వారం శ్రీ విష్ణు హీరోగా నటించిన 'విష్ణు విన్యాసం' అనే కామెడీ మూవీ రిలీజైంది. సోలో విడుదల కావడంతో ఏమైనా కలిసొస్తుందేమో అనుకున్నారు. ఇందులో కామెడీ ఏ మాత్రం నవ్వేలా లేకపోవడంతో జనాలు దీన్ని కూడా రిజెక్ట్ చేసినట్లే కనిపిస్తున్నారు. రేపటికల్లా దీని అసలు రిజల్ట్ ఏంటనేది తేలుతుంది. ఓవరాల్‌గా ఫిబ్రవరి నెలలో 20 సినిమాలు, థియేటర్లలోకి వస్తే ఒక్క 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రమే ఆకట్టుకుంది. కానీ ఇది మరీ అంత సూపర్ హిట్ అయితే కాలేకపోయింది. గత కొన్నాళ్ల నుంచి తీసుకుంటే 2020లో భీష్మ, 2021లో ఉప్పెన, 2022లో డీజే టిల్లు, 2023లో సర్, 2024లో ఊరిపేరు భైరవకోన, 2025లో తండేల్.. సక్సెస్ కావడంతో పాటు మంచి వసూళ్లు కూడా అందుకున్నాయి. ఈసారి మాత్రం అలాంటి మ్యాజిక్ ఏ సినిమా విషయంలోనూ జరగలేదు. తద్వారా కొన్నేళ్ల పాటు సాగిన సెంటిమెంట్ బ్రేక్ అయింది!



Printed and Published by G. Narendra, Editor,1-4-55, Bapatla, Bapatla District.Phone: 8185 997507...